

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

04 అక్టోబర్ 2025 పేజీలు : 08

శనివారం

## అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు..

# మలేషియా కంపెనీల ఆసక్తి

- సమావేశంలో పాల్గొన్న మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్‌కో మంత్రి పప్పారాయుడు, క్లాంగ్ ఎంపీ గనబతిరావ్, మలేషియా - ఆంధ్రా బిజినెస్ చాంబర్ ప్రతినిధులు
- అమరావతి నిర్మాణం గురించి మలేషియా బృందానికి వివరించిన మంత్రి నారాయణ
- రెండున్నరేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడి
- రాబోయే ఐదేళ్లలో 6 వేల నుంచి 10 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేలా పలు ప్రాజెక్టులను మంత్రి నారాయణకు వివరించిన మలేషియా ప్రతినిధులు





సచివాలయంలో మంత్రి నారాయణతో మలేషియా ప్రతినిధులు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్:**

అమరావతిలో రాబోయే ఐదేళ్లలో 6వేల నుంచి 10 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీలు ఆసక్తి కనబరిచాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి మలేషియా బృందం అక్కడి మంత్రి, ఎంపీతో కలిసి అమరావతిలో పర్యటిస్తుంది. పర్యటనలో భాగంగా మలేషియా ప్రతినిధుల తో కలిసి మంత్రి నారాయణ శుక్రవారం అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఆ తర్వాత సచివాలయంలో వారితో భేటీ అయ్యారు. ఈ భేటీలో మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్‌కో మంత్రి పప్పారాయుడు, క్లాంగ్ ఎంపీ గనబతిరావ్, మలేషియా- ఆంధ్రా బిజినెస్ చాంబర్ ప్రతినిధులు, పలు ప్రయివేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అమరావతి అభివృద్ధికి భారత్‌తో కలిసి పని చేస్తామని మలేషియా మంత్రి పప్పారాయుడు తెలిపారు. ముఖ్యంగా మలేషియాలో తెలుగు మూలాలు ఉన్న పారిశ్రామిక వేత్తలకు చెందిన పలు కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ ప్రాజెక్ట్‌ల గురించి మంత్రి నారాయణకు వివరించారు. ప్రధానంగా ఐదు కీలక సెక్టార్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కంపెనీలు ముందు కొచ్చాయి. ఎడ్యుకేషన్, టూరిజం - హాస్పిటాలిటీ, ట్రేడ్ అండ్ కామర్స్, రియల్ ఎస్టేట్ (టెక్నాలజీ ట్రాన్స్ ఫర్, అభివృద్ధి, మౌళిక వసతులు కల్పన), తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు చెందిన వివిధ ప్రాజెక్ట్‌ల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు. అమరావతిలో మెడికల్ యూనివర్సిటీ ఏర్పాటుకు మలేషియాలోని సైబర్ జయ యూనివర్శిటీ ముందుకొచ్చింది. అలాగే ఫైవ్‌స్టార్ హోటల్స్

-మిగతా 2లో

## రౌడీషీటర్ గోని రాముపై

# పీడీ యాక్ట్

**జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల**



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

ప్రశాంత నెల్లూరు జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే అటువంటి వారిపై పిడి యాక్ట్ నమోదుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసులందరూ విధులు నిర్వహిస్తున్నారని, ప్రజా శాంతికి భంగం కలిగించే వారిపై పీడి యాక్ట్ చట్టం అమలు చేస్తామని, రౌడీ, కేడీల ప్రవర్తనలో మార్పు లేకుండా ప్రజా శాంతికి భగం కలిగిస్తే పిడి యాక్ట్ నమోదుకు వెనుకాడబోమని వివరించారు. అదేవిధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కూడా ఈ పిడి యాక్ట్ ఓపెన్ చేస్తామన్నారు. అందులో భాగంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసులందరం విధులు నిర్వహిస్తున్నామని, ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో

-మిగతా 2లో

## వెంకయ్యస్వామి ఆశ్రమంపై

# వివాదాలు తగవు

**భక్తులకు అండగా సోమిరెడ్డి**



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :**

సర్వేపల్లి నియోజకవర్గం వేదాయపాళెంలో వెంకయ్య స్వామి ఆశ్రమ భక్తులు, దాతలను కలిసిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమంపై అనవసర వివాదాలు పుట్టించేవారిని స్వామి చూసుకుంటారని, భక్తులందరం ఆశ్రమ

-మిగతా 2లో

# ఆదిత్య హాస్పిటల్ ఏర్పాటు పేదలకు వరం

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ఆదిత్య హాస్పిటల్ పేదలకు ఒక వరం లాంటిదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఈ హాస్పిటల్ సముదాయాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి తన చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ విభాగం నిర్వాహకులు జి.భగవాన్‌తో పాటు హాస్పిటల్ వైద్య బృందం, సిబ్బంది సంయుక్తంగా స్వాగతం పలికి వేద పండితులచే మంత్రోచ్ఛారణ పలికిస్తూ పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా పూలమాల వేసి సాలువాలు కప్పి ఆత్మీయంగా సన్మానం చేశారు. అనంతరం అక్కడ ఈసీజీ, ఎక్సరే విభాగంతో పాటు కంటి వైద్య విభాగం, రోగులకు వార్డు గది, సమాచార కేంద్రం, తదితర విభాగాల ప్రారంభించి హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. విశాలమైన మైదానంలో అధునాతన పరికరాలతో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ తక్కువ ఫీజుతో మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా ఆదిత్య హాస్పిటల్ ఏర్పాటు కావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలకు ఉచితంగా అంబులెన్స్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. మెరుగైన వైద్యశాల కోసం నెల్లూరు జిల్లాకు కేంద్రానికి వెళ్లేటప్పుడు హాస్పిటల్ అంబులెన్స్ ద్వారా టెక్నీషియన్‌తో రోగులను



హాస్పిటల్‌కు తీసుకువెళ్లేవిధంగా చర్యలు తీసుకోవడం చాలా గొప్ప విషయమని సోమిరెడ్డి పేర్కొన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో తీసుకొచ్చినట్లు హాస్పిటల్ యాజమాన్యం ఎమ్మెల్యే సోమిరెడ్డికి తెలియపరచగా ఆయన ప్రశంసించినారు. ప్రధానంగా హాస్పిటల్ యాజమాన్యం అందజేస్తున్న హెల్త్ కార్డులను ప్రజలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. 30 శాతం సబ్సిడీతో కూడిన హెల్త్ కార్డులు మొదట 300 మంది పేదలకు హాస్పిటల్ యాజమాన్యం అందజేసే విధంగా శ్రీకారం చుట్టడం ప్రజలకు ఎంతో ప్రయోజనమని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ బిందు మాధురి, డాక్టర్ ఝాన్సీ రెడ్డి, కంటి విభాగం నిపుణులు అనిల్, మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి,మునుకూరు రవికుమార్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ గౌరవాధ్యక్షులు, బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు శర్మ, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెడకాల కాంతారావు, మత్స్యకార సంఘం నాయకులు వావిల జనార్దన్, బీసీ నాయకులు రాగాల శివకృష్ణ, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, మైనార్టీ అధ్యక్షుడు షేక్ అలిముత్తు, పైనం పురం సర్పంచ్ కావలి విజయ్ కుమార్, జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకాణిపై జనసేన నేత బొబ్బేపల్లి సురేష్ ఆగ్రహం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం ఇడిమేపల్లి రైతులు డొంక మరమ్మతుల కోసం మట్టి తోలుకున్న ప్రాంతాన్ని పరిశీలించిన జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ఘాటైన విమర్శలు చేశారు. సురేష్ మాట్లాడుతూ.. జైలుకెళ్లి వచ్చాక కాకాణికి మతిభ్రమించిందని, కళ్ళు మూసినా, తెరిచినా తాను చేసిన దోపిడీయే గుర్తుకు వస్తోందన్నారు. పేద రైతులు అవసరాల కోసం కొంత మట్టి తోలుకున్నా సోమిరెడ్డి, ఆయన కుమారుడు కోట్లు దోచుకున్నారని ఆరోపించడం సిగ్గుచేటన్నారు. కరేనా ప్యాలెస్‌లో కూర్చుని వాట్సాప్ మెసేజ్‌లు పెట్టడం కాదు, ప్రజల్లోకి వచ్చి పరిస్థితులు చూడాలని హితవు పలికారు. ఇడిమేపల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో ఈ డొంక మరమ్మతుల పేరుతో రూ.24 లక్షల బిల్లు చేసుకున్నారని, కానీ చిన్న వర్షానికే డొంక గుంతలమయమైందన్నారు. రైతుల ఇబ్బందులు చూసి మట్టితోలుకున్నామని తెలిపారు. జనసేన నేత సురేష్ మరోసారి కాకాణిపై విరుచుకుపడుతూ.. కాకాణి అండ్ బ్యాచ్ అవినీతి ఫొటోలు బయటపెడితే వాట్సాప్ స్తంభించిపోతుందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి రెండు విగ్రహాలు పెట్టడం తప్ప ఇంకేం చేయలేదన్నారు. ప్రజల అవసరాలు పట్టించుకోని కాకాణి, ఇప్పుడు అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నాడని వ్యాఖ్యానించారు.

# వెంకయ్యస్వామి ఆశ్రమంపై వివాదాలు తగవు

*(మొదటి పేజీ తరువాయి)*

ఈఓ బాలసుబ్రహ్మణ్యంకి అండగా నిలుస్తామన్నారు. 1982లో యోగ నిద్రలోకి చేరిన వెంకయ్యస్వామి సమాధి వద్ద భక్తులే ఆలయం నిర్మించారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు టీటీడీ రిటైర్డ్ జేఈఓ బాలసుబ్రహ్మణ్యం ఆశ్రమ ఈఓగా బాధ్యతలు చేపట్టారని, 2006లో ఆశ్రమ ఆస్తుల విలువ రూ.7 కోట్లు కాగా, ప్రస్తుతం రూ.200 కోట్లకు పెరిగిందన్నారు. ఆశ్రమంలో విద్య, వైద్య రంగాల్లో అనేక సేవలు అందిస్తున్నారని, 450 మంది విద్యార్థులకు ఉచిత విద్య, విద్యార్థుల హాస్టల్, 84 మంది సిబ్బందితో ఉచిత ఆసు పత్రి, దివ్యాంగులకు కృతిమ అవయవాల పంపిణీ చేస్తున్నారన్నారు. 53 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఆశ్రమంలో ఏటా 10 లక్షల మంది అన్నప్రసాదం స్వీకరిస్తున్నారన్నారు. ఆశ్రమ ఆస్తుల పెరుగుదల నేప థ్యంలో బంధువుల పేరుతో వివాదాలు



సృష్టించడం తగదని, భక్తులం తా బాలసుబ్రహ్మణ్యం వెన్నంటి నిలుస్తామని భక్తులు స్పష్టం చేశారు.

## అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీల ఆసక్తి



*(మొదటి పేజీ తరువాయి)*


ఏర్పాటుకు బెర్జయ గ్రూప్ ముందుకొచ్చింది.

### ప్రపంచంలో టాప్ 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతి : మంత్రి

అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి నారాయణ మలేషియా ప్రతినిధులకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా అమరావతి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 51 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయి పనులు కూడా ప్రారంభమయ్యాయని, నిర్దేశిత గడువులతో నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. కేపిటల్ సిటీలో 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు ఏడాదిన్నలోగా, 1500 కిమీ మేర లేఅవుట్ రోడ్లు రెండేళ్లలోగా, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు చెందిన 4 వేల ఇళ్లను వచ్చే మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నామన్నారు. అలాగే పాలనా భవనాలైన సచివాలయం టవర్లు, అసెంబ్లీతోపాటు హైకోర్టు భవనాలను రెండున్నరేళ్లలో పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకుని ముందుకెళుతున్నామన్నారు. గత మూడు నెలలుగా వర్షాల వల్ల పనులకు కొంత మేర ఆటంకం కలిగిందని, రాబోయే రోజుల్లో పనులు వేగవంతం అవుతాయని మంత్రి నారాయణ మలేషియా బృందానికి వివరించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజ పాల్గొన్నారు.

## రౌడీషీటర్ గోని రాముపై పీడీ యాక్ట్

*(మొదటి పేజీ తరువాయి)*




గోని రాముపై పిడి యాక్ట్ ప్రయోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. గోని రాము అంబేద్కర్ కాలనీ వెంకటేశ్వరపురం ప్రస్తుతం వుడ్ హౌస్ సంఘం నెల్లూరు సిటీలో నివాసం ఉంటున్నాడని, ఇతనిపై నవాబుపేట పోలీస్ స్టేషన్లో రౌడీషీట్, 2 హత్య, 6 హత్యాయత్నం, 2 దారి దోపిడి, 2 దొంగతనం కేసులు, 3 రక్త గాయం చేసిన కేసులు.. మొత్తం అతను 15 కేసులలో ముద్దాయిగా ఉన్నట్లు ఎస్పీ తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాను ప్రశాంతమైన జిల్లాగా ఉంచడమే తమ ధ్యేయమని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నేర స్వభావాన్ని కొనసాగిస్తూ పదే పదే నేరాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పిడి చట్టం ప్రయోగిస్తామని, పీడీ యాక్ట్ అమలు చేస్తే జైలు జీవితం గడపాల్సి వస్తుందని, అవసరమైతే జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనకాడబోమని, చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. ప్రతి నేరస్తుడిపై ప్రత్యేక నిఘా నిరంతరం ఉంటుందని, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడిన వారిపై తక్షణ చర్యలు ఉంటాయని, నేర ప్రవర్తనను మానుకొని ప్రజలతో సాహేతుకంగా మెలుగుతూ ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా మీ పిల్లలకు మంచి తండ్రిగా ఉండేలా ప్రవర్తించాలని, లేకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని రౌడీషీటర్లు, పాత నేరస్తులు, చెడు నడత కలిగిన వారిని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రజలు తమ ప్రాంతాలలో ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే సదురు సమాచారాన్ని పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# హౌసింగ్ ఏఈ రామకృష్ణ అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి

## నల్ల కండువాతో గాంధీ విగ్రహం వద్ద మిడతల రమేష్ నిరసన




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అవినీతి అధికారులపై చర్యలు వదిలేసి నిజాయితీపరుల సస్పెన్షన్ను బిజెపి నేత మిడతల రమేష్ హౌసింగ్ కార్యాలయంలో గాంధీ బొమ్మ వద్ద బైటయించి నిరసన తెలిపారు. హౌసింగ్ శాఖలో అవినీతి అధికారులపై చర్యలు తీసుకోమని 3 సంవత్సరాలుగా కోరుతున్నాం. నెల్లూరు అర్బన్ లేఔట్‌లో అవినీతి అక్రమాలకు కర్త కర్మ క్రియ ఆనాటి డీఈ దయాకర్. అవినీతి పరులను కాపాడే హెడ్ ఆఫీస్‌లో ఉన్న ఎస్సీ జయరామాచారిపై చర్యలు తీసుకోమని స్పష్టంగా డిమాండ్ చేసాము. వరుస విజిలెన్స్ దర్యాప్తులు జరిపి అవినీతిపరులను గుర్తించారు. అయితే అవినీతిపరులపై చర్యలు తీసుకోకుండా నిజాయితీకి మారుపేరుగా ఉన్న ఏఈ రామకృష్ణను ఎండి సస్పెండ్ చేయడమే కాకుండా మా పిటిషన్ మేరకని సస్పెండ్ ఆర్డర్లో పేర్కొన్నారు. రాష్ట్ర హౌసింగ్ చీఫ్ అధికారి బినామీగా తన బంధువులు కాంట్రాక్టర్లు చేత కావలి మెగా లేఅవుట్‌లో అవినీతి అక్రమాలతో నిర్మాణాలన్నీ కూడుకుని ఉన్నాయి. పునాదులలో 9 పిల్లర్స్ వేయాల్సి ఉంటే కావలి లే అవుట్‌లో 6 పిల్లర్లు మాత్రమే వేశారు. కాసులకు కక్కుర్తి పడి అధికారులు దగ్గరుండి కీలకమైన సెంటర్ పిల్లర్లు వేయకుండా కాంక్రీట్ బీమ్ లేకుండా గృహ నిర్మాణాలు చేశారు. ప్రమాదకరంగా10 వేల గృహాలకు సెంట్రల్ పిల్లర్ లేకుండా చేసిన నిర్మాణాలకు బాధ్యులెవరని రమేష్ నిరసన సందర్భంగా ప్రశ్నించారు. 100 కోట్లమేర కావలి లేఔట్‌లో అవినీతి అక్రమ నిర్మాణాలు జరిగాయి. వారిపై చర్యలు తీసుకోకుండా ఎటువంటి ఆరోపణలు లేని ఏఈ రామకృష్ణపై సస్పెన్షన్ విధించడం జిల్లాలో సంచలనంగా మారింది. సాధారణ ప్రజలు. పాత్రికేయులు. రాజకీయ పార్టీలలో ఉన్నవారు రామకృష్ణను సస్పెండ్ చేయడంలో ఘోర తప్పిదం జరిగిందని అంటున్నారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి.. నిజాయితీపరుడైన జై.రామకృష్ణపై సస్పెన్షన్ ఎత్తివేయాలి. అందుకోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ ఏవి.సుబ్బయ్య లక్ష్మణరావు టి.శ్రీనివాసులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నగర పంచాయతీతో అభివృద్ధి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నగర పంచాయతీగా మారినట్లయితే శీఘ్రగతిన అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని ఈఓపిఆర్డి కే.రామారావు తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎన్.సుజనా అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ.. వింజమూరు నగర పంచాయతీ కావలసిన అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. నగర పంచాయతీ అయితే ప్రభుత్వం నుండి అన్ని రకాల నిధులు అధికంగా వస్తాయని ఆ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చున్నారు. అలాగే పన్నులు రూపంలో ఆర్థిక సంఘం నిధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు అవసరమైన అన్ని రకాల మెరుగైన సేవలను అందించవచ్చునన్నారు. వింజమూరు పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించుకునే మార్గం ఏర్పడుతుందన్నారు. జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వింజమూరు పంచాయతీ జనాభా సుమారు 35000 ఉందని ఈ జనాభా నగర పంచాయతీకి అనుకూలంగా ఉంటుందన్నారు. అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలంటే నగర పంచాయతీ అవసరమని దీనికి అవసరమైన అన్ని ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా పరిశీలించి నగర పంచాయతీగా ఎంపిక చేసినట్లయితే వింజమూరు మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వింజమూరు మౌలిక వసతులు కల్పనలో మరింత అవకాశం కలుగుతుందని తెలిపారు. పన్నులు పెరుగుతాయని మరేవో ఊహలు లేకుండా నగర పంచాయతీ ఏర్పాటుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అలఘునాధుని ఆలయంలో వైభవంగా కళ్యాణోత్సవం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని తూర్పువీధిలో అత్యంత ప్రాచీనచరిత్ర కలిగిన శ్రీదేవిభూదేవిసమేత శ్రీ అలఘునాధస్వామి ఆలయంలో విజయదశమి సందర్భంగా గురువారం కళ్యాణమండపంలో స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో అర్చకులు విశ్వనాథం శ్రీనివాసశర్మ వేదమంత్రాలతో స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహించారు. ఆలయం పునర్నిర్మాణంజరిగి 12సంవత్సరాలు పూర్తయి సందర్భంగా అత్యంత ఘనంగా మహాకుంభమేళా కార్యక్రమం నిర్వహించిన విషయం తెల్సిందే. ప్రత్యేక పండుగల సందర్భంగా, మూలా నక్షత్రం సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు, స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవాలు నిర్వహిస్తుంటారు. కాగా విజయదశమి పర్వదినం సందర్భంగా అంగరంగవైభవంగా స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధికంగా హాజరయ్యారు. మహిళా భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామి,అమ్మవార్లను, కళ్యాణోత్సవాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి నూతన కళ్యాణమండపం నిర్మాణంలో సహకరించిన రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆలయకమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువుల ప్రోత్సాహానికి

# ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

- ప్రతిఇంటా స్వదేశీ-ఇంటింటా స్వదేశీ
- బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపు మేరకు 'ప్రతిఇంటా స్వదేశీ–ఇంటింటా స్వదేశీ' కార్యక్రమంలో భాగంగా, స్వదేశీ వస్తువుల విక్రయ స్టాళ్లు ట్రంక్ రోడ్డు, గాంధీ బొమ్మ వద్ద ఏర్పాటు చేసిన ఖాదీ వస్త్రములను కొనడం జరిగిందని బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవకాశం లభించిన ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. 'మన స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయడం ద్వారా గ్రామీణ కళాకారులు, చిన్న వ్యాపారులు, స్థానిక ఉత్పత్తిదారులు లాభపడతారు. అదే సమయంలో మన దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. కాబట్టి ప్రతి ప్రతి పౌరుడు ఒక స్వదేశీ వస్తువును అయినా కొనుగోలు చేయాలి' అని చిలక ప్రవీణ్ కుమార్ అన్నారు. అంతే కాకుండా, గాంధీజీ స్వదేశీ భావజాలం, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

# నెల్లూరులో మెడిసిన్ విద్యార్థి ఆత్మహత్య



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని జిల్లా ఏసీఎస్ఆర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న మెడిసిన్ విద్యార్థిని తన గదిలోనే శుక్రవారం ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న కళాశాల అధికారులు ఐదో పట్టణ దర్గా మిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న దర్గామిట్ట పోలీస్ స్టేషన్ సీఐ రోశయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి ఉరి వేసుకున్న యువతి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బండి ఆత్మకూర్ నంద్యాల జిల్లాకు చెందిన గీతాంజలి మెడిసిన్ మొదటి సంవత్సరం అభ్యసిస్తుందని, ఆమెతోపాటు హాస్టల్ గదిలో మొత్తం నలుగురు ఉంటారని దసరా సెలవులు నిమిత్తం ఊరికి వెళ్లి మృతురాలు, మరో యువతి తిరిగి శుక్రవారం వచ్చారని, ప్రాక్టికల్స్ ఉన్న నేపథ్యంలో ఇద్దరు వెళ్లవలసి ఉంది అయితే మృతురాలి స్నేహితురాలు ప్రాక్టికల్స్‌కి వెళ్లారని మృతురాలు వెళ్లలేదని ప్రాక్టికల్స్‌కు వెళ్లలేదని కేర్ టేకర్ వచ్చి హాస్టల్ గదిలో చూడగా మృతురాలు గీతాంజలి ఫ్యానుకు చున్నీతో ఉరేసుకుని ఉందని వారు తమకు సమాచారం అందించారని తెలిపారు. మృతురాలి తల్లిదండ్రులు వస్తున్నారని వారు వచ్చిన తర్వాత కంప్లైంట్ తీసుకొని దర్యాప్తు చేస్తామని ఆయన తెలియజేశారు.

# ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిని

## తల్లితండ్రులకు న్యాయం చేయండి : వైయస్సార్‌టీయు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ చదువుతున్నటువంటి గీతాంజలి అనే విద్యార్థిని శుక్రవారం తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని విషయం గురించి ఆరా తీశారు. ఆత్మహత్యకు గల కారణాలు స్పష్టత లేనందున స్థానిక సీఐ రోశయ్యకి విద్యార్థి ఆత్మహత్య పట్ల సమగ్ర విచారణ విచారణ జరిపి బాధిత తల్లితండ్రులకు తగిన న్యాయం చేయవలసిందిగా విద్యార్థి సంఘం తరఫున లిఖితపూర్వకంగా కోరారు. అనంతరం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కి కూడా విద్యార్థులలో చదువు ఒత్తిడి తగ్గించి వారికి క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించేలా మోటివేషన్ క్లాసులు ఏర్పాటుచేయాలని కోరారు.

# గాంధీజీ కలలను సాకారం చేద్దాం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కలలను సహకారం చేయాలని వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెడుపై మంచి విజయాన్ని సాధించిన రోజు విజయదశమి కాగా హింసపై అహింస విజయం సాధించిన రోజు గాంధీ జయంతిగా మనం చెప్పుకోవచ్చునన్నారు. సమాజంలో మంచిని ప్రోత్సహిస్తూ చెడును అణిచివేసే విధంగా ప్రజల మానసిక ప్రవర్తన ఉండాలని అప్పుడే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం కూ టమి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికై తపనతో పనిచేస్తున్నారని తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను ఆచరిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి యారవ కృష్ణయ్య కొండపల్లి వెంకటేశ్వర నాయుడు ఆరికొండ శ్రీనివాసులు భూదాల లక్ష్మణ్ మల్లికార్జున తదితరులు ఉన్నారు.

## నల్లగొండలో గాంధీ జయంతి వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. నల్లగొండలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ మాజీ పాలకమండలి చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ గ్రామ స్వరాజ్య సాధనకై కలలుగన్నారని ఆ కలలను ప్రస్తుతం మనం సాకారం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు ఆయన సత్యం అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని అలాంటి లక్షణాలను మనం ఆచరించి ముందు పోవాలన్నారు. చెడుపై మంచి సాధించిన రోజు విజయదశమి అని హింసపై అహింస సాధించిన రోజు గాంధీ జయంతి అని కావున గాంధీ ఆశయాలను ఆచరించి సమాజంలో అహింసాయుతంగా నడుచుకుంటూ సమాజాన్ని శక్తివంతంగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి తిరుపాల్రెడ్డి ఇతర గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## ఎయిడ్స్‌పై విస్తృత ప్రచారం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం, నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి గ్రామీణ ప్రాంతాల్లో ఎల్ఈడి వ్యాన్ ద్వారా ప్రజలకు హెచ్ఐవిపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం ద్వారా ఛాయాచిత్రాలను ప్రదర్శించి డెమోను కార్యక్రమాన్ని ప్రజలకు కన్నులు విందుగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఒకరి నుంచి ఒకరికి ఎలా వ్యాపించింది ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో కలిసి జీవించే విధంగా జీవించాలని విశ్లేషణపై పూర్తి అవగాహన ఎల్ఈడి వ్యాన్ ద్వారా నిర్వహించడం జరిగింది. హెచ్ఐవి, ఎయిడ్స్ చేత వ్యాధి సంబంధం గుర్చి సుఖ వ్యాధులు, చికిత్స గురించి కండోమ్ యొక్క ఉపయోగం గుర్చి ఏపీఎస్ఏసీఎస్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి వివరిస్తూ, అలాగే చెడు వ్యసనాలకు డ్రగ్స్ వాడడం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని ఈ సార్డ్స్వచ్ఛంద సేవా సంస్థ విస్తృత ప్రచారణ, విశ్లేషణ జరిగించారు. ఈ కార్యక్రమంలో సార్డ్స్ ప్రాజెక్టు మేనేజర్ జె.రూత్ బెనోమి, సిబ్బంది ప్రశాంతి, శ్రీ రేఖ దివ్య అనుష్క తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శుక్రవారం వివిధ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. టీడీపీ నాయకులు దామా మాల్యాద్రి కుమార్తె మంజుషా చౌదరి వివాహం కెవిఆర్ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య, రాజ్యసభ సభ్యులు బీద మస్తానావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కావలి పట్టణంలో వాయునందన ప్రెస్ వీధికి చెందిన కొమర వెంకట్రావు దంపతులు గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాబోయే హాజరై వారిని ఆశీర్వదించారు. అలాగే కావలి సువార్లో నూతనంగా ఏర్పాటు చేసిన సాయికృష్ణ అపోలో టైర్స్‌ను కూడా ప్రారంభోత్సవం అక్కడ వస్తువులను పరిశీలించి షాపు యాజమాన్యంతో మాట్లాడారు. అనంతరం షాపు యాజమాన్యం ఎమ్మెల్యే కావ్యని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కావలి సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మండల న్యాయ సేవాధికారక సమస్త ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా కావలి సబ్ జైల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ ఈ.సుధాకర్ హాజరై ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మనిషి జీవితంలో పొరపాట్లు చేయడం తప్పులు చేయడం సహజమని దాని పర్యవసానంగా రిమాండ్‌లో ఉన్న ఖైదీలు ఇక్కడ మంచి ప్రవర్తనతో నడుచుకొని బయటికి వెళ్లిన తర్వాత జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. అలాగే సమాజంలో ఏదో ఒక వృత్తి చేసుకొని జీవనం సాగించాలని తెలిపారు. మహాత్మా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఖైదీల సంక్షేమ దినోత్సవంగా కూడా జరుపుకుంటారని హింసను విడనాడి అహింస మార్గంలో పయనించాలని హితవు పలికారు. అనంతరం రిమాండ్ ఖైదీలకు ఉన్న హక్కులను తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని తమ కుటుంబంతో సంతోషంగా గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, లోకదాల మెంబర్ మాలకొండ రెడ్డి, చిన్న సుబ్బయ్య, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురప్ప స్వామి ఆలయంలో..

# ఘనంగా దసరా వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నడిమూరు నందు వేంచేసియున్న శ్రీ గురప్ప స్వామి శ్రీ అంకాలమ్మ తల్లి శ్రీ నాగవరపు అమ్మ ఆలయంలో దసరా వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా స్వామివారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. అనంతరం అమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. చిరు మందహాసంతో సుగంధ భరిత పుష్పమాలలతో అమ్మవారు కనువిందు చేశారు. భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి కరుణాకటాక్షములను పొందారు. ఈ కార్యక్రమాలను జి.గురువారెడ్డి పర్యవేక్షించారు.

# సమస్య మీది.. పరిష్కారం మాది అనే కార్యక్రమం ప్రారంభం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మహా జన సైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు చేకూరి సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని 12 వార్డు నందు సమస్య మీది.. పరిష్కారం మాది అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి గృహానికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని ఆ సమస్య పరిష్కార దిశగా వెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సమస్యలను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేసివారి ఆ సమస్యను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కావలి పట్టణంలోని 12వ వార్డులో నివసిస్తున్న ప్రజలు అనేక సమస్యలతో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చాయని, ఇక్కడ ప్రజలు పడుతున్న బాధలు అవస్థలను ఇబ్బందులను తెలుసుకొని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిశీలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మహాజన సైన్యం కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణ మనందరి బాధ్యత : న్యాయమూర్తి వాణి




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** వృద్ధులను సంరక్షిస్తూ వారి కనీస అవసరాలను తీర్చడం మన అందరి బాధ్యత అని జీవిత చరమాంకంలో వారిని నిర్లక్ష్యం చేయరాదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి కే.వాణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బీవీ నగర్‌లోని మదర్ థెరీసా వృద్ధుల ఆశ్రమాన్ని న్యాయమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్యాప్యంలో నిర్లక్ష్యం చేయడం హేయకరమైన విషయం అని బిడ్డలను పెంచి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదని న్యాయమూర్తి పేర్కొన్నారు. కొంత మంది వృద్ధులను ఇంటి నుండి బయటకు గెంటి వేయడం కూడా జరుగుతుందని వృద్ధాప్యంలో ఇలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజెన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని న్యాయమూర్తి పేర్కొన్నారు. తల్లిదండ్రుల వృద్ధుల పోషణ భారం వారి బిడ్డలు మనుమలు, మనుమరాలు లేదా వారి నుండి ఆస్తులను పొందే అవకాశం ఉన్న బంధువులందరికీ ఉందని తెలిపారు. అలాగే వాళ్లకు అందుతున్న భోజన వసతులు వసతి గృహంలో బాత్రూమ్స్ వైద్య సదుపాయం గురించి అన్ని అక్కడి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆసుపత్రులలో వృద్ధులకు సేవలందించడంలో తగు ప్రాధాన్యత ఇవ్వాలని కూడా న్యాయమూర్తి సూచించారుతదుపరి అక్కడ ఉన్న వృద్ధులందరికీ అరటి పండ్లు బత్తాయిపండ్లు ఇచ్చారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో కావలి ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి.విక్రమ సింహ కోవూరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి శివ నమ్రత సిస్టర్ మోహిని ప్యారా లీగల్ వాలంటరీ పెంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికలు సిద్ధం చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక 34వ డివిజన్ కొండాయపాలెం గేట్ కూడలి సమీపంలోని అంబేద్కర్ భవన్ ప్రాంగణాన్ని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ హజరతయ్యతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అంబేద్కర్ భవన్‌లో సభలు, సమావేశాలు, శుభకార్యాలు జరుపుకోవడానికి ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులను కమిషనర్ తనిఖీ చేశారు. ప్రాంగణంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రణాళికలను రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, మందులు పంపిణీ




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ 156వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నాడు మై భారత్ నెల్లూరు మరియు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుజబుజనెల్లూరులోని ఆస్థాన చిష్టియ మహిళా మండలి వృద్ధుల ఆశ్రమంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం, మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఒకటో తారీకు నుంచి మూడో తారీకు వరకు కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఒకటో తారీకు వృద్ధాప్య దినోత్సవాన్ని పరిష్కరించుకొని మాధవ్ డయాబెటిస్ కేర్ సెంటర్ వారిచే షుగర్ వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ జరిగింది. రెండవ రోజు మహాత్మగాంధీ 156వ జయంతిని పురస్కరించుకొని వృద్ధుల మధ్యలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళిఅర్పించారు. మూడవరోజు వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, ఉచిత మందులు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మై భారత్ యుజన అధికారి డాక్టర్ ఆకుల మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపుమేరకు మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులు పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పి.హెచ్.పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, మై భారత్ ఆఫీస్ సిబ్బంది మైధిలి, ఇబ్రహీం, షోబన్, నాగచంద్రిక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కుడుములు సుబ్బారావు, నారాయణ, ఆశ్రమ నిర్వాహకులు షేక్ సల్మా తదితరులు పాల్గొన్నారు.

### పండుగ వేళ విషాదం..

# అర్చకుడు గుండెపోటుతో మృతి



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** పండుగ వేళ ఎంతో సంతోషంతో గడపాల్సిన కుటుంబం విషాదంతో మునిగిపోయిన సంఘటన దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో చోటుచేసుకుంది. వివ రాల్లోకి వెళితే.. నర్రవాడలో వెలసియున్న శ్రీ వేంగమ్మ తల్లి పేరంటాల అమ్మవారి ఆలయంలో ప్రధాన అర్చకులుగా ఇర్లపాటి సురేష్ (43) హఠాత్ మరణం పొందారు. ఆయన దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆలయంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు జరిపిస్తుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను వింజమూరులోని ప్రైవేటు వైద్యశాలకు తీసుకురాగా అప్పటికే చనిపోయినట్లు వైద్యాధికారి ధ్రువీకరించారు అమ్మవారి సేవలో ఆయన తుది శ్వాస విడిచారు. మృతునికి భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద మరణంతో ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం శోకసంద్రంలో మునిగింది చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు.

# అంగన్వాడీ కేంద్రాల పని తీరు గురించి సమీక్ష సమావేశం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయం నందు జిల్లా లోని 12 ఐసీడీఎస్ ప్రాజెక్టల సీడీపీఓ లకు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికారిని బిహెన్ సుజున్ ఐసిడిఎస్ కార్యక్రమాలకు సంబంధించి అంగన్వాడీ పరిధిలో పని తీరు గురించి సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఈ విషయాలను చర్చించడం జరిగింది. అవి ఐసిడిఎస్ సెంటర్‌లకు వచ్చే స్టాక్‌ను సకాలంలో రిసీవ్ చేసుకొని స్టాక్ యొక్క నాణ్యతను చూసుకొని ఒక వేళ నాణ్యత బాగా లేఖపోతే పిడి కార్యాలయం సిబ్బందికి సమాచారం ఇవ్వాలి, స్టాక్ వచ్చిన వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేస్తూ అంగన్వాడి సెంటర్లలో డిస్ట్రిబ్యూట్ చేసేదాన్ని కూడా ఆన్లైన్లో అప్లోడ్ చేసుకోవాలి, అంగన్వాడీ కార్యాలయాలు శుభ్రత, త్రాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని, అని గ్రోత్ మానిటరింగ్ పిల్లల బరువు, ఎత్తుల గురించి సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్స్‌తో కలిసి ప్రత్యేక మైన శ్రద్ధ పెట్టి 100శాతం పూర్తి అయ్యేలా చూసుకోవాలని దీనిని సీడీపీఓలు క్రాస్ చెక్ చేసుకోవాలి అని, ఫ్రీస్కూల్ అటెండెన్స్ ఒంటి గంట లోపు తీసి ఆన్లైన్‌లో 100శాతం అప్లోడ్ చెయ్యాలి అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, కొన్ని ప్రాజెక్ట్స్ అప్లోడ్ శాతం తక్కువగా ఉంది కావున 100శాతం పూర్తి చెయ్యాలి, పోషణ ట్రాకర్, బాల సంజీవిని, ఈసాధన యాప్స్‌ను 100శాతం పెండింగ్ లేకుండా పూర్తి చేసుకోవాలని సిడిపిఓలకు సూచించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలియజేశారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం సంబంధించి గర్భిణీ స్త్రీలు మొదటి కాన్పు రెండవ కాన్పు యొక్క వివరాలను ఆన్లైన్లో ఏప్రిల్ నుండి పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ అప్లోడ్ చేస్తూ అర్హత ఉన్న గర్భిణీ స్త్రీలకు పిఎంఎంవివై పథకం కింద అందే ఆర్థిక సహకారాన్ని పెండింగ్ లేకుండా తొందరగా అందించాలని తెలియజేశారు. పోషణ్ మహా కార్యక్రమాలను ఈనెల 16 వరకు ఉన్నాయి కావున వాటిని యధావిధిగా కొనసాగించవలసిందిగా తెలియజేశారు. అంగన్వాడీ కార్యకర్తల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చనిపోయాక వచ్చే బెనిఫిట్స్‌కు సంబంధించి ఎవరికైనా పెండింగ్ ఉన్నట్లేనా ఆ యొక్క వివరాలను కార్యాలయంకు సమర్పించాలని తెలియజేశారు. జిల్లా పరిషత్ నిధుల నుండి 15శాతం నిధులు 44 అంగన్వాడి సెంటర్ల మరమ్మతులకు నిధులు మంజూరు అవ్వగా 44సెంటర్‌ల మరమ్మతులను సిడిపిఓస్ దగ్గర ఉండి పనులు పూర్తీ అయ్యేలాగా చూడాలని తెలియజేశారు. ఐసిడిఎస్ ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తయిన కారణంగా అంగన్వాడి సెంటర్లో ఉన్నటువంటి బాలలకు ఐదు సంవత్సరాలు పూర్తయి, ఆరు సంవత్సరాలకు అడుగుపెట్టే బాలలకు విద్యారంభ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈనెల 6, 7, 8 తేదీలలో నీతి ఆయోగ్ స్కీం వారు ఎంపిక కాబడిన అంగన్వాడి సెంటర్లు సందర్శన కొరకు వస్తారు. కావున వారికి మీ సహకారము అందించాలని తెలియజేశారు, పోషణ ట్రాకర్‌లో బేసిక్ ఇన్ఫర్మేషన్ టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ బిల్, డ్రింకింగ్ వాటర్ సంబంధించిన వివరాలను అప్డేట్ చేయాలి. కావున ఈ కార్యక్రమాల న్నింటినీ అంగన్వాడీ పరిధిలో ఇంప్లిమెంటేషన్ చేసుకుంటూ ఎక్కడ పెండింగ్ లేకుండా చూడాలని సిడిపిఓస్ అందరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 12 ఐసీడీఎస్ సీడీపీఓలు, నోడల్ ఆఫీసర్ వీబీ అనురాధ, ఈఓ ఎన్.సునీత, పిడి ఆఫీస్ సిబ్బంది, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళలో ఆంక్షలు సడలించి రైతులకు న్యాయం చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళలో ఆంక్షలు కొంతమేరకు సడలించి రైతులకు న్యాయం చేయాలని, గిట్టుబాటు ధరలభిం చేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ నాయకులు కోరారు. ఈమేరకు రైతుసంఘ జిల్లా అధ్యక్షుడు మూలివెంగయ్య, సీనియర్ నాయకుడు చంద్రా రాజ గోపాల్, రైతుసంఘ జిల్లా సహాయకార్యదర్శి, ఆత్మకూరు మండల ప్రధానకార్య దర్శి లక్కు కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షుడు జనార్ధన్ తదితరులు జిల్లా సివిల్‌సప్లయ్స్ అధికారిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం ఆల్యమయిందని, ఎప్పటికి రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని వారు ప్రశ్నించారు. ఈ ఆలస్యంవలన రైతులు 80శాతం ధాన్యాన్ని 13వేలు, 14వేలకు అమ్ముకుంటూ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్ధతు ధరకన్నా ఐదువేలరూ పాయలు తక్కువకు అమ్ముకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఈవిధంగా జిల్లా వ్యాప్తంగా రైతులు దాదాపు 200కోట్ల రూపాయలు నష్టపోయారని వారు పేర్కొన్నారు. ఆలస్యంగానైనా ప్రభుత్వం ధాన్యంకొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం మంచిదేనని, అయితే నిబంధనలు సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు కోరారు. ఈ సీజన్‌లో వచ్చే ధాన్యం ప్రభుత్వం నిర్ణయించిన 17శాతం కన్నా తేమ అధికంగా ఉండ బోదని వారు పేర్కొన్నారు. రైతులకు గోతాలను, కూలీలను రైతులకు అందుబాటులో ఉంచాలని వారు కోరారు. ప్రభుత్వం కేటాయించిన వాహనాలు రైతుల కళ్ళాలవద్దకే వెళ్ళి ధాన్యాన్ని రైతుసేవాకేంద్రాలకు తోలాలని, ఇక్రాప్ నమోదు తదితర ఆటంకాలు లేకుండా కొనుగోలు చేయాలని వారు కోరారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన 20వేలా306 రూపాయల ధర లభించేలా, వెంటనే నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు జిల్లా అధికారిని కోరారు. దళారులను నమ్ము



కుండా రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, రైతుసేవా కేంద్రాల్లో ఏదేని ఆటంకాలుంటే ఏపీ రైతుసంఘ ప్రతినిధులతో సంప్రతించాలని వారు కోరారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

## మంత్రి నారాయణ

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్ల కష్టాన్ని సీఎం చంద్రబాబు దగ్గరగా చూశారని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. వారి కష్టాలను తీర్చేందుకే ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. స్త్రీ శక్తి పథకం వల్ల నష్టపోతున్నామంటూ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో వారికి అండగా నిలిచేందుకు ఏడాదికి 15వేలు ఇచ్చేందుకు చంద్రబాబు ముందుకు వచ్చారని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వంపై రూ.466 కోట్ల భారం పడనుందని వివరించారు. స్త్రీ శక్తి పథకం వల్ల జీవనోపాధి ఇబ్బంది ఎదురైన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం చేసి సీఎం చంద్రబాబు గొప్ప మనసు చాటుకున్నారని మంత్రి నారాయణ కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న చంద్రబాబు నాయుడు.. ఆటో డ్రైవర్ల కోసం కూడా నూతన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే ఆటో యజమానుల కోసం ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని, రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను ప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అందే సహాయం వాహన రిపేర్లు, కుటుంబ అవసరాలు, ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం చంద్రబాబుని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా నారాయణ కోరారు.



## అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన

# ముత్తుకూరు యువకులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సెకండ్ ఏషియన్ టీ టెన్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ముత్తుకూరు యువకులు ప్రకాష్ నాగేంద్ర భారతదేశం తరఫున ఎన్ని కావడం జరిగింది. సెప్టెంబర్ 9 నుండి 14 వరకు ఒరిస్సాలో జరిగిన అంతర్జాతీయ సాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలలో వాళ్ళ ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎంపికైనట్లు యువకులు ప్రకాష్ నాగేంద్ర మేజర్‌న్యూస్‌కు తెలియజేశారు. నంబర్ 25 నుంచి 31 వరకు థాయిలాండ్‌లో జరగబోయే సెకండ్ ఏషియన్ థియేటర్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటామని తెలిపారు. వీరు ఇరువురుని ఆంధ్రప్రదేశ్ ఈ టెన్ క్రికెట్ అసోసియేషన్, పిడి సుకుమార్ రాంబాబులు అభినందించారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం

- టీటీడీ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి హర్షం
- టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తుల ప్రశంస
- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

**తిరుమల, మేజర్‌న్యూస్ :** శ్రీవారి బ్రహ్మోత్స వాలను విజయవంతంగా నిర్వహించినట్లు, సామాన్య భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీలోని అన్ని విభాగాలు సమష్టిగా, సమన్వయంతో సేవలం దించిట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. టీటీడీ సిబ్బంది సంయమనంతో, ప్రణాళిక బద్ధంగా, సీనియర్ అధికారుల పర్యవేక్షణలో సేవలందించారని తెలిపారు. టీటీడీ ఏర్పాటు చేసిన సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం చైర్మన్ బీఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ,శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేసిన టీటీడీ అర్చక స్వాములకు, అధికారులు, ఉద్యోగులు, జిల్లా, పోలీసు యంత్రాంగం, శ్రీవారి సేవకులు, మీడియా, భక్తులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీవారి భక్తులకు, టీటీడీ సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు శ్రీవారి బ్రహ్మోత్సవాలలో మొదటి రోజైన సెప్టెంబర్ 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా 2026వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి శుభాశీస్సులు అందజేశారు. ప్రపంచం నలుమూలల నుండి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన లక్షలాది మంది భక్తులకు 16 శ్రీవారి వాహన సేవలతో పాటు మూలమూర్తి దర్శనం కల్పించాం.శ్రీవారి భక్తుల సౌకర్యార్థం రూ.102 కోట్లతో నూతనంగా నిర్మించిన పీఏసీ-5 భవనంను, భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో క్యూలైన్ల నిర్వహణ కోసం నూతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించే పరికరాలను ప్రారంభించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో అతి ముఖ్యమైన గరుడసేవ రోజున భక్తలందరికీ దర్శనం కల్పించాం.గరుడ సేవ రోజున బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులతో గ్యాలరీలలోను, క్యూలైన్లలోను నేను, పాలక మండలి సభ్యులు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి ఉన్నతాధికారులు అందరం మాట్లాడాం, టిటిడి కల్పించిన ఏర్పాట్లపై భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. భక్తులకు టిటిడి కల్పించిన ఏర్పాట్లపై గౌరవ ముఖ్యమంత్రి ట్వీట్ ద్వారా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పాలక మండలి తరుపున అభినందనలు తెలుపుతున్నా.గరుడసేవ రోజున హోల్డింగ్ పాయింట్ల ద్వారా ఈసారి అదనంగా 30వేలు, రీఫిల్లింగ్ ద్వారా 15వేల మందికి దర్శనం. బ్రహ్మోత్సవాలకు ఈ 8 రోజుల్లో 5.80 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, రూ.25.12 కోట్లు హుండీ ఆదాయం వచ్చింది. 26 లక్షల మంది భక్తులకు పైగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశాం. 2.42 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. 28 లక్షలకు పైగా లడ్డూలను భక్తుల విక్రయించడం జరిగింది. ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా తిరుపతి నుండి తిరుమలకు 14,459 ట్రిప్పుల ద్వారా 4.40లక్షల మంది, తిరుమల నుండి తిరుపతికి 14,765 ట్రిప్పుల ద్వారా 5.22 లక్షల మంది భక్తులను చేరవేశాం.

**సాంస్కృతిక కార్యక్రమలు :** వాహనసేవల ముందు మునుపెన్నడూ లేనివిధంగా 28 రాష్ట్రాల నుండి 298 కళా బృందాలలో, దాదాపు 6,976 మంది కళాకారులు, అదే విధంగా గరుడసేవ రోజు 20 రాష్ట్రాల నుండి 37 కళా బృందాలతో 780 కళాకారులతో ప్రదర్శన.

**పుష్పాలంకరణ :** బ్రహ్మోత్సవాలలో 60 టన్నులు పుష్పాలు, 4 లక్షల కట్ ఫ్లవర్స్, 90 వేల సీజనల్ ఫ్లవర్స్ వినియోగం.

**విద్యుత్ అలంకరణలు :** తిరుమలలో విద్యుత్, పుష్పాలంకరణలు చాలా బాగున్నాయని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. వాహన సేవలను భక్తులు వీక్షించేలా 36 పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు.

**ఎస్వీబీసీ :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు శ్రీవారి బ్రహ్మోత్సవాలను తిలకించేలా క్వాలిటీలో ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం. ప్రముఖ పండితులచే వ్యాఖ్యానం.

**శ్రీవారి సేవకులు :** బ్రహ్మోత్సవాల్లో లక్షలాది మంది భక్తులకు 3500 మంది శ్రీవారి సేవకులు విశేష సేవలు.

**వైద్యం :** 50 మంది డాక్టర్లు, 60 మంది పారామెడికల్ సిబ్బందిని, 14 అంబులెన్సులు వినియోగించి భక్తులకు మెరుగైన వైద్య సేవలు.

**భద్రత :** బ్రహ్మోత్సవాలకు 4వేల మంది పోలీసులు, 1800 మంది విజిలెన్స్ సిబ్బందితో భద్రత. గరుడ సేవ రోజున అదనంగా 1000 మంది పోలీసులు విధులు. తిరుమల, తిరుపతిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా పార్కింగ్ ఏర్పాట్లు

**ఆరోగ్యశాఖ :** గరుడసేవ రోజు పారిశుద్ధ్య కార్మికులు విశేష సేవలు. 2800 మంది సిబ్బందితో తిరుమలలో మెరుగైన పారిశుద్ధ్యం. గరుడ సేవ రోజు అదనంగా 650మంది సిబ్బందితో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సమావేశంలో టీటీడీ సివిఎస్ఓ కే.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, సదాశివ రావు, జానకి దేవి, భానుప్రకాష్ రెడ్డి, శాంతా రామ్, నరేష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# జాతిపిత బాపూజీ ఆశయాలు అందరికీ ఆదర్శం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్యోద్యమనేత, అహింసా సిద్ధాంతకర్త, గ్రామస్వరాజ్యం కోసం తపించిన మహాత్మాగాంధీ ఆశయాలు దేశప్రజలకు ఆదర్శవంతమని ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, కమీషనర్ సి.గంగాప్రసాద్, నాయకులు పేర్కొన్నారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా స్థానికమున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ.. బ్రిటిష్‌వారి పాలనలో తీవ్రంగా ఇబ్బందిపడుతున్న భారతీయులకు స్వాతంత్ర్యం సాధించాలన్న లక్ష్యంగా గాంధీజీ అహింసా ఆయుధంగా పోరాటాలు సాధించారని, విదేశీవస్తువులను బహిష్కరించి అందరిచేత ఖాదీదుస్తులు ధరింపజేశారని వారు పేర్కొన్నారు. గ్రామస్వరాజ్యం కోసం, మురికి వాడల పారిశుధ్యమెరుగుకోసం ఆయన తీవ్రంగా శ్రమించారని వారు వివరించారు. గాంధీజీ ఆశయాలమేరకు తెలుగుదేశం ప్రభుత్వం స్వచ్ఛతహీసేవా కార్యక్రమం అమలు చేస్తుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, కమీషనర్ గంగాప్రసాద్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, షేక్ గౌస్‌బాషా,పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, గంధళ్ళ వేణు, నాయకులు కొపోల్లు చిన్నపు రెడ్డి, మున్సిపల్ కార్యాలయ, సచివా లయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాకర్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టంలోని జెఆర్‌పేటలో వాకర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని పట్టణ టిడిపి అధ్యక్షుడు, వాకర్ తుమ్మల చంద్రారెడ్డి ప్రారంభించారు. అసిసోసియేషన్ అధ్యక్షుడు చింతల ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈకార్యాలయాన్ని ప్రారంభించారు. అసోసియేషన్ కార్యాలయం ప్రారంభించుకోవడం హర్షదాయకమని, సమావేశాలకు, కార్యక్రమాలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని తుమ్మల పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వాకర్స్‌అసోసియేషన్ ఉపాధ్యక్షుడు షేక్ మస్తానయ్య, ప్రతినిధులు దాసరి మధుసూధనరావు, కేతా మస్తాన్‌రెడ్డి, కాపా వెంకటసుబ్బయ్య, మోడి శ్రీరాములు, దాసరి బాలకృష్ణ, రొట్టె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యుటీఎఫ్ భవనవిస్తరణకు శంఖుస్థాపన





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో గురువారం యుటిఎఫ్ ప్రాంతీయకార్యాలయ భవన విస్తరణ పనులకు యుటిఎఫ్ నాయకులు శంఖుస్థాపన గావించారు. యుటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి బాబురెడ్డి, జిల్లా, డివిజన్, మండల నాయకులు పాల్గొని కార్యాలయ భవనవిస్తరణ పనులకు శంఖుస్థాపన గావించారు. అనంతరం మహాత్మాగాంధీ, లాల్‌బహుదూర్‌శాస్త్రిల జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీ, శాస్త్రిల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ, శాస్త్రిల జీవితవిశేషాలను గురించి నాయకులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో బాబురెడ్డి, ఎస్‌జిపిఎ ఆత్మకూరు యూనిట్ ప్రధానకార్యదర్శి కె.సుధాకర్‌రావు, జిల్లా యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, మర్రిపాడు మండలాల యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్రా అవార్డుకు ఎంపికైన ఆత్మకూరు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛఆంధ్రా అవార్డుకు ఎంపికైంది. రాష్ట్రంలో ఆరు మున్సిపాలిటీలు, ఆరు గ్రామపంచాయతీలు ఈ అవార్డులకు ఎంపికకాగా అందులో ఆత్మకూరు ఉండడం విశేషం. మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛతాహీసేవ తదితర కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించడం, మున్సిపల్ పరిధిలోని పారిశుధ్యం మెరుగ్గా ఉంచేందుకు ప్రత్యేక దృష్టి సారించడంతో ఆత్మకూరు మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛఆంధ్ర అవార్డుకు ఎంపికైంది. ఈనెల ఆరవతేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో కమీషనర్ గంగాప్రసాద్ ప్రజాప్రతినిధులు, నాయకుల సమన్వయంతో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టారు. అవార్డు లభించడంపట్ల కమీషనర్‌ను, మున్సిపల్ పాలకవర్గాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.

## రవాణాకార్యాలయంలో గాంధీజయంతివేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు రవాణా ప్రాంతీయ కార్యాలయంలో గురువారం మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు ఆధ్వర్యంలో గాంధీజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి రాములు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసాసిద్ధాంతంతో స్వాతంత్ర్యసమరంలో పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన కీలక వ్యక్తి గాంధీజీ అని, అహింసా ఆయుధంగా బ్రిటిష్‌వారిని గడగడలాడించారని రాములు పేర్కొన్నారు. పేదరికనిర్మాలన, మురికివాడల పారిశుధ్యం మెరుగు కోసం ఆయన తపించారని, గ్రామస్వరాజ్యంకోసం తీవ్రంగా శ్రమించారని రాములు వివరించారు. ఈసందర్భంగా అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడే మంత్రి ఆనం ఆత్మకూరుకు రాక



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శనివారం ఉదయం ఆత్మకూరుకు రానున్నారని పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “ఆటోడ్రైవర్లసేవలో” కార్యక్రమంలో భాగంగా ఉదయం 9గంటలకు నెల్లూరుపాళెం నుండి ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వరకు ఆటో ర్యాలీ నిర్వహించనుండగా మంత్రి ఆనం పాల్గొంటారన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద మంత్రి రామనారాయణరెడ్డి ఆటోడ్రైవర్‌సేవలో పథకంద్వారా లబ్ధిపొందేందుకు అర్హులైన వారి జాబితాను ప్రకటించనున్నారని తుమ్మల పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొనాలని చంద్రారెడ్డి కోరారు.

## అంకాళమ్మ తల్లి దేవస్థానంలో అన్నదానం



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సీతారామపురం పరిధిలోని అంకాళమ్మ తల్లి దేవస్థానం వద్ద దసరా ముగింపు రోజైన గురువారం ఉదయగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు ముడమాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రమేష్‌రెడ్డి సతి సమేతంగా అంకాళమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దీవెనలు పొందారు. వేద పండితులు గ్రామ పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ముడమాల రమేష్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముడమాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. అంకాళమ్మ తల్లి దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సీతారామపురం ప్రజలకు ఆహంకాళమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ఆలయ అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ ఉత్సవాలను ముందుండి నడిపించిన ఆలయ కమిటీ నిర్వాహకులు మిరపల్లి కృష్ణను ఆయన అభినందించారు.

# చిరమణలో మొక్కలు నాటే కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం చిరమణ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కంచర్ల శేషయ్య నాయుడు ట్రస్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే గ్రామంలోని పాఠశాలల్లో హాస్పిటల్‌లో మొక్కలు వేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే గ్రామంలోని రోడ్డుకి ఇరువైపులా గ్రామంలో పలు వీధుల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాన్ని పచ్చదనంగా ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ మేరకు పొగడ, మహాగని, వేప, కదంబ, రేల, తదితర సుమారు 350 మొక్కలను నాటి వాటి చుట్టూ ట్రీ గార్డులను ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరమణ పంచాయతీ మాజీ సర్పంచ్ టీడీపీ సీనియర్ నాయకులు కంచర్ల శ్రీహరినాయుడు, యు.అంకయ్య నాయుడు, సురేంద్ర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## నూతన భవన నిర్మాణాలు తనిఖీ : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు స్థానిక 41వ డివిజన్ మనుమసిద్ధి నగర్ ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో జరిగిన వివిధ రకాల సివిల్ వర్క్స్, డ్రైన్ కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం పనులను కమిషనర్ తనిఖీ చేశారు. స్థానికంగా నిర్మిస్తున్న నూతన భవనాలకు సంబంధించిన పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను తనిఖీ చేశారు. భవనాలకు సంబంధించిన అసెస్మెంట్ డిమాండ్లతో భవనాల కొలతలను చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయంలో అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చివరగా పదకొండవరోజైన గురువారం కోలాహలంగా వైభవంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, మహాన్యాస పూర్వక ఏకాదవి రుద్రాభిషేకం, శ్రీదేవి పీఠార్చనపూర్వక సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన, దేవిస్థోత్రపారాయణం, మహానివేదనం, నక్షత్రహారతి అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఈ శరన్నవరాత్రుల ప్రారంభంనుండి కలశస్థాపన చేసి అమ్మవారికి విశేషమైన పూజలు చేసి ఆఖరురోజున కలశ ఉద్వాసన, అమ్మవారికి అభివృద్ధిస్థానం, భక్తులకు అమ్మవారి కలశతీర్థప్రోక్షణ చేశారు. అమ్మవారికి సాయంత్రం అన్నపూర్ణాదేవి స్వీయ అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శివకుమార్‌శర్మ(శివయ్యస్వామి) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధికంగా పాల్గొనగా మహిళా భక్తులు మరింతగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎంతో మంది భక్తులు దీక్షగా అమ్మవారికి 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించి అమ్మవారి అనుగ్రహం పొందారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు మేళ్ళచెరువు సంతోష్ కుమార్ స్వామి అమ్మవారికి పూజలు నిర్వహించగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## స్తంభాలు ఉన్నాయి.. దీపాలు లేవు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కల వారిపాలెం సాతానువారిపాలెం గ్రామానికి వెళ్లే రహదారికి విద్యుత్ స్తంభాలు మాత్రమే ఉన్నాయి. దీపాలు లేవు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఎంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలకు, ట్యూషన్‌కి వెళ్లే విద్యార్థులు సుమారు 30మందికి పైగా ఉన్నారు. వారు చీకటి సమయంలో ట్యూషన్ నుండి రావడానికి ఎంతో భయంగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి విష సర్పాలు తిరిగే ప్రాంతం కనుక భయంతో వెళ్లాల్సి ఉంది. పంచాయతీ పాలకులకు విన్నవించిన వీధి దీపాల ఏర్పాటు జరగలేదని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏదైనా ప్రమాదం జరగకముందే జాగ్రత్త పడితే మేలుగా ఉంటుంది. కనుక ఇప్పటికైనను పంచాయతీ పాలకులు ప్రజాప్రతినిధులు ఆ పరిస్థితులను పరిశీలించి వీధి దీపాలను ఏర్పాటు చేయగలరని ఆ గ్రామ వాసులు కోరుతున్నారు.

# ముగిసిన దసరా ఉత్సవాలు



## వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో జరుగుతున్న శరవన్నవరాత్రి దసరా ఉత్సవాలు బుధవారం నాటితో ముగిసాయి. ఈ సందర్భంగా గత తొమ్మిది రోజుల నుంచి ఆలయాల్లో అమ్మవారు వివిధ అలంకరణలో దర్శనమిచ్చారు. అనంతరం బుధవారం విజయదశమి సందర్భంగా అమ్మవారిని గ్రామాల్లో గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని శ్రీకృష్ణ మందిరంలో దసరా ఉత్సవాలు ముగియడంతో బుధవారం అమ్మవారిని ప్రత్యేకంగా పూల అలంకరణ విద్యుత్ దీపాలతో అలంకరించి అత్యంత వైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లోని సెమీ దర్శనం నిర్వ హించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో నిర్వహించారు. అలాగే ఏఎస్ పేటలోని శ్రీబాల చౌడేశ్వరి అమ్మవారి దేవ స్థానం నందు హసనాపురం వెలసి యున్న శ్రీ బాలచౌడే శ్వరి అమ్మవారి దేవస్థానం నందు దసరా నవరాత్రులలో భాగంగా విజయదశమి సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు అలంకరణ, వాహన పూజలు, నిర్వహించి అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ పెద్దలు ఆలయ కమిటి సభ్యులు పాల్గొని అమ్మవారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామోత్సవాలు కార్యక్రమాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.



శ్రీరాజరాజేశ్వరిదేవిగా..

## జ్వాలాముఖి అమ్మవారు

▶ కోలాహలంగా గ్రామోత్సవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఉత్తరబలిజవీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖిఅమ్మవారి ఆలయంలో గతసోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పదకొండవరోజు గురువారం ఉదయం 6గంటలకే మంగళవాయిద్యాలతో తోరబంధన, గణపతిపూజా, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, జ్వాలాముఖిఅమ్మవారి మంగళస్నానం, విశేష అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవిఖడ్గమాలవిశేషపూజలు, మహిళలతో పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా నలిశెట్టి చెంచయ్య,బుజ్జమ్మ, శ్రీధర్–రమాదేవి, భావన, శ్రీనవ్యలు వ్యవహరించారు. ఉభయకర్తల ఇంటివద్ద నుండి భాజాభజంత్రీలు, బాణాసంచాలతో ఊరేగింపుగా ఉభయాన్ని ఆలయానికి చేర్చారు. ఆలయ ప్రధానఅర్చకులు పి.శివకుమార్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. విజయదశమి పర్వదినం సందర్భంగా శ్రీశ్రీ జ్వాలాముఖిఅమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆకర్షణీయమైన పుష్పాలంకారంతో విశేషపూలతో ఆకాశం మిరుమిట్లు గొలిపే బాణాసంచా శబ్దాలతో శ్రీజ్వాలాముఖిబృందం వారి కోలాటప్రదర్శనలతో పెద్దఎత్తున గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షించారు.